## మెరుగైన వైద్యం అందించండి

● సింగరేణి సీఎండీ బలరాం

రామగిరి, ఏప్రిల్ 9: విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని సింగరేణి సీఎండీ బలరాం కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మధు తెలిపారు. ఆర్జీ–3 ఓసీపీ–1 వర్క్‌షాపులో విధి నిర్వహణలో కాంట్రాక్ట్ కార్మికుడు సంపత్ షావల్ వద్ద పని చేస్తుండగా ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డాడు. సదరు కార్మికునికి వైద్యం అందించడంలో గోదావరిఖని హాస్పిటల్‌లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈ విషయమై కనీస వేతనా బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, ఎమ్మెల్సీ కోదండ రాం సమక్షంలో సంస్థ సీఎండీ దృష్టికి తీసుకవెళ్లినట్లు మధు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎండీ వెంటనే సదరు కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BL III
ADDL SENIOR CIVIL JUDGE
R.R.DISTRICT, AT: L.B.NAGAR
IA NO. 209 OF 2022
IN
O.S .NO. 700 OF 2020
BETWEEN
Mohammed Ali Akbar ....Petitioners/Plaintiff
AND
Sabbani Komaraiah(Died) Rep.by his Lrs
Sabbani Koteshwar Rao and two others
...Respondents/Proposed Defendants no. 2 to 4
To
Sabbani Koteshwar Rao S/o late S.Komaraiah, Age:53Yrs,Occ:Business,R/o Q.No.T2-1302, B, Incline Colony, Laxmi Nagar, Godhavari Khani, Karimnagar Dist-505211.
..Respondent/Proposed Defendant no.2
Whereas the above named the Petitioner/plaintiff has filed above IA No. 209 of 2022 in OS.No. 700 of 2020 before Hon'ble III Addl.Senior civil Judge ,R.R.Dist at .L.B Nagar petition for to set aside the abatement order dt. 9-01- 2022 in the above suit. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication hence take notice in above case and case is posted on 28.04.2025. Kindly appear in person or through your counsel on the said date at 10.30 am.
// By order of court. //
P.NARSIMHA REDDY, M.VIDYA SAGAR RAO
Advocates
Flat No. 501, Vaishnavi Emerald Apartment, Telecom Colony, Saroor Nagar, Hyderabad-50003. Ph: 9640528581

IN THE COURT OF THE HON'BL III
ADDL SENIOR CIVIL JUDGE
R.R.DISTRICT, AT: L.B.NAGAR
IA NO. 207 OF 2022
IN
O.S .NO. 700 OF 2020
BETWEEN:
Mohammed Ali Akbar ..Petitioners/Plaintiff
AND
Sabbani Komaraiah(Died) Rep.by his Lrs
Sabbani Koteshwar Rao and two others
...Respondents/Proposed Defendants no. 2 to 4
To
Sabbani Koteshwar Rao S/o late S.Komaraiah, Age: 53Yrs, Occ: Business, R/o Q.No.T2-1302, B Incline Colony, Laxmi Nagar, Godhavari Khani, Karimnagar Dist-505211.
..Respondent/Proposed Defendant no.2
Whereas the above named the Petitioner/ plaintiff has filed above IA No. 207 of 2022 in OS.No. 700 of 2020 before Hon'ble III Addl.Senior civil Judge, R.R.Dist at .L.B Nagar for Condone the delay in filling Lr.Petition in the above suit. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication hence take notice in above case and case is posted on 28.04.2025. Kindly appear in person or through your counsel on the said date at 10.30 am.
// By order of court. //
P.NARSIMHA REDDY, M.VIDYA SAGAR RAO
Flat No. 501, Vaishnavi Emerald Apartment, Telecom Colony, Saroor Nagar, Hyderabad-50003. Ph: 9640528581

నమస్తే తెలంగాణ
CLASSIFIED
HOUSE FOR SALE



★ కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెం–1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337576

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

# టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి



పెద్దపల్లి : ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ శ్రీహర్ష, జిల్లా అధికారులు

- 20 లోగా రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేయాలి
- నెలాఖరులోగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన
- గ్రామాల్లో సమ్మర్ క్యాంప్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఏప్రిల్ 9:జిల్లాలోని గ్రామాలను టీబీ రహితంగా తయారు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల పాలనపై బుధవారం పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. తాగు నీటి సరఫరా, సమ్మర్ క్యాంప్ నిర్వహణ, ఉపాధి హామీ పనులు, గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యం, టీబీ నివారణ చర్యలు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈనెల 11న జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణాల్లోని ప్రతి వార్డులో 0 – 6 ఏళ్లలోపు గల పిల్లల ఎదుగుదల మానిటరింగ్ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు పిల్లల వివరాలు గుర్తించి ప్రతి శుక్రవారం అందరూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేలా చూడాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఈనెల 14 వరకు దరఖాస్తులు ఆన్‌లైన్ లేదా ఆఫ్ లైన్‌లో సమర్పించాలని తెలిపారు. ఈనెలాఖరు లోగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేయలన్నారు. పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన 1940 ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని సూచించారు. బేస్‌మెంట్ వరకు నిర్మాణ పనులు పూర్తి చేస్తే మొదటి విడత రూ. లక్ష ప్రభుత్వం విడుదల చేస్తుందని చెప్పారు. 32 వేల కొత్త రేషన్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం 340 పైగా లాగిన్ ఇచ్చామని, ఈ నెల 20 లోగా పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు వీటి స్క్రూటినీ పూర్తి చేయాలన్నారు. వేసవిలో తాగు నీరు సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జిల్లాలోని సెమీ ఆర్ఫన్, అనాథ పిల్లల జాబితా మే 10లోగా అందిస్తే వారిని గురుకుల పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంటి చూపు సమస్య, వినికిడి సమస్య ఎవరికైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని, అవసరమైన పరికరాలు లేదా శస్త్ర చికిత్స నిర్వహణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామాల్లో టీబీ నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీబీ నిక్షయ యాత్ర ద్వారా గ్రామాల్లో టీబీ లక్షణాలు గల వ్యక్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని, గ్రామాలను టీబీ రహితంగా తయారు చేయాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డీఆర్‌డీవో ఎం కాళిందిని, డీపీవో వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

**చలి వేంద్రం ఏర్పాటు**

వేసవి కాలంలో ప్రయాణికులకు , కలెక్టరేట్‌కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా బస్టాప్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కలెక్టరేట్ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇక్కడ కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, డీఎంవో ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఓదెలలో కలెక్టర్ పర్యటన**

ఓదెల, ఏప్రిల్ 9: మండల కేంద్రంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యటించారు. బాలుర బీసీ వసతి గృహంతో పాటు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. వసతి గృహంలో అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అధికారులకు సూచించారు. ఇక్కడ రూ.9 లక్షలతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. తహసీల్ కార్యాలయంలో పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలనీ, ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా చూడాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సునీత, పీఆర్‌ఏఈ జగదీశ్, అధికారులు ఉన్నారు.



పెద్దాపూర్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో పరుగు పెట్టిస్తున్న ఎడ్లబండి

## రాష్ట్రస్థాయి ఎడ్ల బండ్ల పోటీలు

జూలపల్లి, ఏప్రిల్ 9 : పెద్దాపూర్‌లో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం రాష్ట్రస్థాయి ఎడ్ల బండ్ల పోటీలు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు, ఆర్గనైజర్ సంకెండ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి యువ రైతులు పెద్ద ఎత్తున ఎడ్ల బండ్లతో తరలి వచ్చారు. అంతరించిపోతున్న గ్రామీణ కళలను భవిష్యత్ తరాలకు అందించాలన్న సంకల్పంతో పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పోటీల్లో ప్రథమ స్థానంలో దెబ్బటి సాయివెంకట్ (మంచిర్యాల జిల్లా)కు పావులెత్తు బంగారం, రెండో స్థానంలో నిలిచిన నరేశ్‌గౌడ్‌కు (జగిత్యాల జిల్లా) 10 తులాల వెండి, మూడో స్థానంలో నిలిచిన మాదాసు శంకరయ్యకు (జగిత్యాల జిల్లా) 5 తులాల వెండి బహుమతులు అందజేసి అభినందించారు. ఎస్ఐ సనత్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దపెల్లి సత్యసాగర్, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కొండపెల్లి కృష్ణమూర్తి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తొగరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు డోలు కళాకారుల శిక్షణ పూర్తి



శిక్షణ పూర్తి చేసుకున్న ఒగ్గు డోలు కళాకారులు

మంథని రూరల్, ఏప్రిల్ 9: నాగెపల్లి గ్రామంలో నిర్వహించిన ఒగ్గు డోలు కళాకారుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేవారు. ఈ సందర్భంగా ఒగ్గు డోలు కళాబృందం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలవేన రమేశ్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు చొరవతో, కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో, సాంస్కృతిక పర్యాటక శాఖ, మల్లికార్జున స్వామి ఒగ్గుడోలు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఒగ్గు డోలు కళాకారుల తరపున మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

మంథని/మంథని రూరల్, ఏప్రిల్ 9: మంథని శివారులోని 16 ఎకరాల ప్రభుత్వ భూమిలో రెవెన్యూ శాఖ అధికారులు బుధవారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. రెడ్డి చెరువు శిఖం భూమితో పాటు రెడ్డి చెరువుకు సమీపంలోని ప్రభుత్వానికి సంబంధించిన సర్వే నంబర్ 634లోని 8.04ఎకరాల భూమిని కొంత మంది అక్రమంగా కబ్జా చేస్తున్నారని ఇటీవల మండలంలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన రైతులు ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించిన విషయం విధితమే. స్పందించిన రెవెన్యూ అధికారులు 634 సర్వే నంబర్‌లోని 8.04 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణదారులు చట్టరీత్యా శిక్షార్హులు అంటూ తహసీల్దార్ పేరిట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## యువ టూరిజం క్లబ్ పర్యటనకు విద్యార్థులు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 9: పెద్దకల్వలలో గల ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు బుధవారం యువ టూరిజం క్లబ్ పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా కళాశాల సమీపంలోనే ఉన్న పెద్దలక్వలలో అత్యంత ప్రాచుర్యం పొంది దేశంలోనే రెండవదిగా పేరొందిన మహమ్మాయి దేవి దేవాలయాన్ని బుధవారం సందర్శించారు. ఈ పర్యటనలోనే అత్యంత చారిత్రాత్మక ప్రాచుర్యంలో ఉన్న మహమ్మాయి దేవి దేవాలయంలో ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ సంవత్సరం కూడా జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొని దేవాలయాన్ని సందర్శించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. హుస్సేన్‌మియా వాగులో నీటి శాంపిల్స్ సేకరించారు. అనంతరం తెలంగాణ సీడ్ కార్పొరేషన్ గోదాములను సందర్శించి అక్కడ అధికారుల నుంచి పంటల విత్తన నిల్వలు, పంట నిల్వలు తదితర అంశాలపై చర్చించారు. మంచి కార్యక్రమాన్ని ఎంచుకున్న విద్యార్థులను అందుకు ప్రోత్సహించిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎ.సతీష్ కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ జీ పురుషోత్తం, టీఎస్‌కేసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ తిరుపతి, ఎన్‌సీసీ ఏఎన్‌వో లెఫ్టినెంట్ కల్నల్ కంజర్ల శ్రీలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ కమాండెంట్‌గా అరవింద్‌కుమార్

జ్యోతినగర్, ఏప్రిల్ 9: రామగుండం ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్‌గా అరవింద్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం స్థానిక సీఐఎస్ఎఫ్ బ్యారక్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఉన్న సీనియర్ కమాండెంట్ ముఖేశ్ కుమార్ వెస్ట్‌బెంగాల్‌కు బదిలీతో ముంబైలోని సీఐఎస్ఎఫ్ అనుశక్తి శాఖ, డీఏఈ జోనల్ యూనిట్‌కు సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్‌గా ఉన్న అరవింద్‌కుమార్ ఇటీవల సీఐఎస్ఎఫ్ ఢిల్లీ హెడ్‌క్వార్టర్ జారిచేసిన ఉత్తర్వుల మేరకు రామగుండం యూనిట్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. 2007 యూపీఎస్సీ బ్యాచ్‌కు చెందిన అరవింద్‌కుమార్ నక్సలిజం ఉధృతంగా ఉన్న సమయంలో నక్సల్ కార్యకాలపాలకు కేంద్ర మైన పశ్చిమ బెంగాల్ సీఐఎస్ఎఫ్ యూనిట్‌లో రెండేళ్లు అసిస్టెంట్ కమాండెంట్‌గా జంగల్ మహల్ ప్రాంతంలో పని చేశాడు. అలాగే బిహార్ రాష్ట్రంలో విధుల నిర్వహణలో అనేకమంది నేరస్తులను పట్టుకొని కోట్ల విలువైన దొంగలించబడిన ఆస్తులను స్వాధీన పరిచి, నేరరహిత సీఐఎస్ఎఫ్ యూనిట్‌గా పనిచేయగా, అ యూనిట్ ఉత్తమ యూనిట్‌గా గుర్తింపు పొందింది.

## మెరుగైన వైద్యం అందించాలి

గోదావరిఖని, ఏప్రిల్ 9: సింగరేణిలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కూడా మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆర్జీ–3 ఏరియా ఓసీపీ 1లో ఎస్అండ్‌డీ సెక్షన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు అనవేని సంపత్ షావల్ వద్ద పనిచేస్తుండగా ట్రాక్ ఐరన్ ముక్క పొట్ట భాగంలో తగిలి తీవ్ర రక్తస్రావమైందని తెలిపారు. గోదావరిఖని ఏరియా దవాఖానకు తరలించగా వైద్యులు ఎక్స్‌రే తీసి ఐరన్ ముక్క ఉందని ఆపరేషన్ చేయాలన్నారు. స్థానికంగా ఆపరేషన్‌కు సరిపడా పరికరాలు లేవని వైద్యులు పేర్కొనడంపై యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య చికిత్సకు చూపుతున్న వివక్షత తగదన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని పేర్కొనడం బాధాకరమన్నారు.

## ఆర్‌సీవోఏ క్లబ్‌లో కౌన్సెలింగ్

గోదావరిఖని, ఏప్రిల్ 9: ఆర్జీ–1 ఉద్యోగులకు లోయర్, హైయ్యర్ టైప్ క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆర్జీ–1 ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్ సీఎంసీ, ఎస్సీ, బీసీహెచ్, డీ, టీ2, ఎంఈ, ఎస్టీ2 టైప్ క్వార్టర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గ్రేడ్ పదవిని పరగణంలోకి తీసుకోని అధికారులు క్వార్టర్లను కేటాయించారు. ఇక్కడ ఏఐటీయూసీ బ్రాంచీ సెక్రెటరీ ఆరెల్లి పోశం, సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, పీఓఎ దేవాచారి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 9: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను అన్ని కరెన్సీ నోట్లపై. నాణేలపై ముద్రించి మహనీయుని సేవలను గుర్తించాల్సిన అవసరమ ఎంతైనా ఉందని కొత్తపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కనుకుంట్ల సదానందం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపించారు.

## మెగా వైద్య శిబిరం

మంథని, ఏప్రిల్ 9: కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గాజులపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 120 మందికి ఈ శిబిరంలో ఉచితంగా వైద్య సేవలందించడంతో పాటు అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డీ ఏకో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీక్షిత్, మాజీ సర్పంచ్ కారెంగుల సుధాకర్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## షీటీమ్‌పై అవగాహన

జ్యోతినగర్, ఏప్రిల్ 9: షీటీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీపీసీలోని మహిళా స్వశక్తి సంఘంలో స్వశక్తి మహిళలకు షీటీమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై షీటీమ్ సభ్యురాలు స్నేహలత అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం షీటీమ్ పనిచేస్తుందని, జనసమీకరణ ఏరియా, బస్టాండ్, ప్రధానచౌరస్తాలో ప్రతిరోజు షీటీమ్ నిఘా ఉంటుందని ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మహిళలు, విద్యార్థినీలు భయపడకుండా 6303923700 సెల్‌నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ప్రమాదం పొంచి ఉన్న, బెదిరింపులు జరిగినప్పుడు వెంటనే 100నెంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఇక్కడ షీటీమ్ సభ్యులు మౌనిక, సురేశ్, సీఓ శ్వేత, తిరుమల, ఆర్పీ ధనలక్ష్మి, మహిళలు ఉన్నారు.

## ఉద్యోగుల బీమా పెంపు

జ్యోతినగర్, ఏప్రిల్ 9: ఎన్టీపీసీ ఉద్యోగులకు ఇదివరకు ఉన్న గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ రూ.57.02లక్షల నుంచి రూ.77.02 లక్షల వరకు సవరణతో యాజమాన్యం పెంచింది. ఈ మేరకు బుధవారం ఎన్టీపీసీ కార్పొరేట్ సెంటర్ నుంచి హెచ్ఆర్ డీజీఎం అనుప్రియ మిటల్ జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి ఈ సామాజిక భద్రత కవరేజీ బీమా ఉద్యోగులకు అమల్లోకి రానున్నట్లు సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

## కల్తీ సరుకులతో కేకుల తయారీ..

- గోదావరిఖనిలో వెలుగు చూసిన ఘటన
- ఓ షాపు నిర్వాహకుడికి రూ.20వేల జరిమానా



జరిమానా విధిస్తున్న బల్దియా అధికారులు

కోల్‌సిటీ, ఏప్రిల్ 9: కాలం చెల్లిన ముడి పదార్థాలతో కేకులు, స్వీట్లు తయారు చేస్తున్న సంఘటన గోదావరిఖనిలో వెలుగుచూసింది. గోదావరిఖనిలోని పలు బేకరీ షాపులపై నగర పాలక సంస్థ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. కాలం చెల్లిన ముడి పదార్థాలతో కేకులు తయారు చేస్తున్న ఓ షాపు నిర్వాహకుడికి రూ.20వేల జరిమానా విధించారు. బుధవారం స్థానిక ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్‌లో గల సిరి కేక్స్ అండ్ మోర్ దుకాణంలో ప్రజారోగ్య విభాగం హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టగా, కాలం చెల్లిన రసాయనాలు, ఇతర పదార్థాలతో కేకులు, స్వీట్లు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఆ షాపు నిర్వాహకుడికి రూ.20వేలు జరిమానా విధించారు. చట్ట ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధు కర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, నగరంలోని బేకరీలలో ఇంతకాలం కల్తీ కేకులు, స్వీట్లు యథేచ్ఛగా విక్రయించారా..? ప్రజలు అవాక్కవుతున్నారు.

## పెన్షన్ పెంపునకు వినతి

గోదావరిఖని, ఏప్రిల్ 9: దేశంలోని బొగ్గు పరిశ్రమల ఉద్యోగుల పెన్షన్ మొత్తం పెంచాలని కోరుతూ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్‌రావు ఆదేశాల మేరకు సింగరేణి రిటైర్డు ఉద్యోగి వంగ బాబురావు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు. బుధవారం కరీంనగర్‌లో హోం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఢిల్లీలో సంబంధిత అధికారులతో మాట్లాడి పెన్షన్ పెంపుదలకు కృషి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BL III
ADDL SENIOR CIVIL JUDGE
R.R.DISTRICT, AT: L.B.NAGAR
IA NO. 208 OF 2022
IN
O.S .NO. 700 OF 2020
BETWEEN:
Mohammed Ali Akbar ..Petitioners/Plaintiff
AND
Sabbani Komaraiah(Died) Rep.by his Lrs
Sabbani Koteshwar Rao and two others
...Respondents/Proposed Defendants no. 2 to 4
To
Sabbani Koteshwar Rao S/o late S.Komaraiah, Age:53Yrs, Occ:Business, R/o Q.No.T2-1302, B Incline Colony, Laxmi Nagar, Godhavari Khani, Karimnagar Dist-505211.
..Respondent/Proposed Defendant no.2
Whereas the above named the Petitioner/plaintiff has filed above IA No. 208 of 2022 in OS.No. 700 of 2020 before Hon'ble III Addl.Senior civil Judge, R.R.Dist at L.B Nagar petition for to bring the Legal heirs of late Sabbani Komaraiah in the above suit. The Hon'ble court was pleased to direct to takeout notice through paper publication hence take notice in above case and case is posted on 28.04.2025. Kindly appear in person or through your counsel on the said date at 10.30 am
// By order of court. //
P.NARSIMHA REDDY, M.VIDYA SAGAR RAO
Advocates
Flat No. 501, Vaishnavi Emerald Apartment, Telecom Colony, Saroor Nagar, Hyderabad-50003. Ph: 9640528581

## చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 9: పెద్దపల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతులకు చివరి వరి పంటకు శ్రీరామ సాగర్ ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తక్కువగా ఉన్నా డీ–83, డీ– 86 కాల్వల ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని గురువారం లోగ రైతులకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. గురువారం భూంనగర్‌లో విలేఖరుల సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతో రైతులకు నీటి సరఫరాకు చ్యలు తీసుకుంటామని ఎట్టి పరిస్థితుల్లో ఏప్రిల్ 10 తేదీ వరకు రైతులకు సాగునీరు అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. రైతులు పండిస్తున్న వరికి చివరి తడికి అవసరమని భావించి సారునీరు అందజేయడ ం కోసం నీటి పారుదల అధికారులతో సమీక్షించి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ రబీ సీజన్‌లో ఇదే చివరి తడి కావున అందుతున్న సాగునీరును రైతులు పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రమాద బీమా చెక్కు అందజేత**

ఓదెల, ఏప్రిల్ 9: పొత్కపల్లి సింగిల్ విండో సొసైటీ ద్వారా ఓదెల మండలం గోపరపల్లి గ్రామానికి చెందిన రైతు యాసం రాజయ్య కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే విజయరమణారావు బుధవారం అందజేశారు. రాజయ్య రైతు పొత్కపల్లి సొసైటీలో రుణం తీసుకోగా, ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. దీంతో వ్యక్తిగత ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును మృతుడి భార్య మనమ్మకు చెక్కును అందించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, సీఈఓ గోలి అంజిరెడ్డి, మూల ప్రేంసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

**లాండ్రీషాపు నిర్వాహకుడికి సాయం**

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 9: భూం నగర్‌లో ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో లాండ్రీ షాపు పూర్తిగా దగ్ధమైంది. దీంతో స్పందించిన విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్‌రెడ్డి షాపు నిర్వహణకు కావాల్సిన పరికరాల కోసం రూ. 10 వేలు సాయం చేస్తానని ముందుకు వచ్చాడు. బుధవారం ఎమ్మెల్యే విజయ రమణరావు చేతుల మీదుగా లాండ్రీషాపు నిర్వాకుడు ఎలాబోతారం రమేశ్‌కు రూ. 10 వేల విలువగల ఇస్త్రీ పెట్టె, టెబుల్, కరెంట్ మీటర్, కూర్చిలు, తదితర వస్తువులు అందజేశారు. ఇస్త్రీ చేసి జీవించే రమేశ్‌కు అండగా నిలిచిన వినోద్‌రెడ్డిని ప్రత్యేంగా అభినందించారు. అల్లం వినోద్‌రెడ్డి అపద సమయంలో ఏంతో మందికి నిత్యవసర సరుకులు బియ్యం, , ఆర్థికంగా నగదు అందజేయడం సంతోశంగా ఉందన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఇక్కడ మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, అమ్రేశ్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, మెగిళి, డీవీఎస్ మూర్తి, జగదీశ్, రవి, నరేశ్, రాంమ్మూర్తి, తదితరులు ఉన్నారు.

## మేడిపల్లి ఓసీపీలో స్థలపరిశీలన

గోదావరిఖని, ఏప్రిల్ 9: సింగరేణి నీటిబిందువు–జల సింధువు కార్యక్రమంలో భాగంగా సింగరేణి వ్యాప్తంగా 50మినీ చెరువుల ఏర్పాటు దిశగా అభివృద్ధి భూగర్భ జలాల పెంపు కోసం బుధవారం ఆర్జీ–1 జీఎం లలితకుమార్ ఆదేశాలతో మూతపడిన మేడిపల్లి ఓసీపీలో అధికారుల బృందం స్థల పరిశీలన చేసింది. ఓసీపీ పరిసర ప్రాంతం దాదాపు 6.26 హెక్టార్ల విస్తీరణంలో 7 ట్యాంకుల నిర్మాణం కోసం అనువైన స్థలాలను అధికారులు పరిశీలించారు. త్వరలో గుర్తించిన ప్రదేశాల్లో వాటర్ ట్యాంక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ ఎస్‌వోటూ జీఎం గోపాల్ సింగ్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, ఎస్‌సీ సివిల్ వరప్రసాద్, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, మేనేజర్ మల్లికార్జున్ యాదవ్ ఉన్నారు.

## మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేయాలి

పెద్దపల్లి, ఏప్రిల్9: యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నా రు. బుధవారం కలెక్టరేట్‌లోని ధాన్యం కొనుగోలుపై కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదనారు. విస్మరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో ఎం కాళిందిని, అధికారులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం..

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 9 : గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశ పరీక్షకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో డి. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 35 గురుకుల జూనియర్ కళాశాలల్లో 2025–26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం (ఇ/మీ)లో ప్రవేశాలకు తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ (టీజీఆర్‌జెసీ సీఈ టీ)–2025 నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఈ ఏడాది పదో తరగతి వార్షిక పరీక్ష రాసిన విద్యార్థులు దరఖాస్తు చేసేకునేందుకు అర్హులని తెలిపారు. విద్యార్థులు ఈ నెల 23లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే 10న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపుల్లో కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారని, మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని తెలిపారు. వివరాలకు 040–24734899 నెంబర్‌ను సంప్రదించాలని డీఈవో సూచించారు.

## ఉమ్మడి జిల్లా బ్రాస్‌బ్యాండ్ యూనియన్ ఎన్నిక

సుల్తానాబాద్, ఏప్రిల్ 9 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్రాస్‌బ్యాండ్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం సుల్తానాబాద్‌లో ప్రకటించారు. మంగళవారం సుల్తానాబాద్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా బ్రాస్‌బ్యాండ్ 2వ మహాసభలు జరిగిన సందర్భంగా గౌరవ అధ్యక్షుడు ఎన్.రామయ్య, జీజీ విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఈ రాజయ్య, ఉపాధ్యక్షులుగా కే లింగయ్య, సీహెచ్.గోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ. సాహెబ్ హుస్సేన్, సహాయకార్యదర్శిగా బూరుగు శ్రీకాంత్, ఎండీ సాబొద్దీన్, కోశాధికారిగా బీ మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎండీ జహంగీర్, ఎండీ హుస్సేన్, పీ బొంద్యాలు, అంజయ్య, ఎండీ రఫీ, వీ రవి, జీ రాజు, బి.తిరుపతి, కే శ్రీనివాస్, జే లింగయ్యలను ఎన్నుకున్నారు.

## కోడిని కోసేందుకు వెళ్లి..

● ప్రమాదవశాత్తూ బావిలో పడి రైతు మృతి

కమాన్‌పూర్, ఏప్రిల్ 9 : పొలం వద్ద కోడిని కోసేందుకు వెళ్లిన రైతు బావిలో పడి ప్రాణాలు కోల్పోయాడు. చేతి నుంచి తప్పించుకుపోయిన కోడిని పట్టుకునేందుకు ప్రయత్నించి, ప్రమాదవశాత్తూ బావిలో పడి చనిపోయాడు. వివరాల ప్రకారం.. కమాన్‌పూర్ మండలం సిద్ధిపల్లె గ్రామానికి చెందిన నామని రాజేశం (70) సాగు చేసిన వరి కోతకు వచ్చింది. దీంతో రైతు సంప్రదాయ పద్ధతిలో తన పొలం దగ్గర ఉన్న పోతలింగన్న దేవుడి వద్ద కోసేందుకు బుధవారం ఉదయం కోడిపుంజును కొన్నాడు. దానిని ఆ దేవుడి వద్దకు తెచ్చి, సంచి నుంచి బయటకు తీశాడు. అంతలోనే ఆ పుంజు ఎగిరిపోయింది. దానిని పట్టుకునే క్రమంలో బావిలోకి దూకింది. కోడిపుంజును పట్టుకునే ప్రయత్నంలో రాజేశం కూడా ప్రమాదవశాత్తు కాలు జారి వ్యవసాయ బావిలో పడిపోయాడు. అక్కడికక్కడే చనిపోయాడు. కోడిని కోయడం కోసం వెళ్లిన రాజేశం తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు పరిశీలించారు. బావిలో శవమై కనిపించడంతో ఒక్కసారిగా రోదించారు. కమాన్‌పూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల అవసరాలపై సమీక్ష

మంథని/ మంథని రూరల్, ఏప్రిల్ 9: ప్రభుత్వ పాఠశాల్లో సౌకర్యాలు మెరుగు పరిచేందుకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర, సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, గుంజపడుగు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా శాఖ ఉన్నతాధికారులు బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉపాధ్యాయులకు, విద్యా ర్థులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం వంటి అంశాలపై చర్చించారు. సమావేశంలో డీఈవో మాధవి, జిల్లా ప్లానింగ్ కో–ఆర్డినేటర్ సీహెచ్. మల్లేశ్ గౌడ్, ఎంఈవో లక్ష్మిలతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.